

నేత్రదానంతో చీకటి బతుకుల్లో వెలుగు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్), శ్రీ పద్మావతి మహిళా వైద్యకళాశాల కంటి వైద్య విభాగం వారు, రుయా హాస్పిటల్ నందు నేత్రదాన పక్షోత్సవాలు ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8వ తేది వరకు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. స్విమ్స్, రుయా, ఎస్వి అరవింద్ కంటి ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్వి కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. కంటి వైద్య విభాగాధిపతి డాక్టర్ ప్రభంజన్‌కుమార్ మాట్లాడుతూ మానవులంతా స్వచ్ఛందంగా నేత్రదానం చేస్తే, మరణానంతరం మన కళ్లు జీవించి ఉంటాయని, నేత్రదానంతో ఎందరో చీకటి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని అన్నారు. అనంతరం నేత్రదానం పక్షోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించి ఆస్తులు మాత్రమే కాదు, కళ్లనూ పంచుదాం అనే నినాదాలతో ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సాయిశిల్ప, శ్రావ్య, తేజశ్విని, అర్జున్ పాల్గొన్నారు.

సమన్వయ లోపం





'పెద్దల' ఆదరణ



శ్యామలరావు జిఎడికి బదిలీ

'శ్రీవారి' సన్నిధికి సింఘాల్

టిటిడి ఈవోగా అనీల్‌కుమార్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం కార్య నిర్వహణ అధికారిగా అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 14 నెలల 21 రోజుల పాటు టీటీడీ ఈవో గా ఉన్న జె.శ్యామలరావు బదిలీ అయ్యారు.. ఆయన జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ విజయవాడకు వెళ్ళనున్నారు.. ఢిల్లీ పెద్దల ఆశీస్సుల మేరకు ఉత్తరప్రదేశ్ కు చెందిన ఐఏఎస్ సింఘాల్ కు రెండోసారి ఈవోగా పనిచేసే అవకాశం లభించింది.. త్వరలోనే టీటీడీ ఈవోగా బాధ్యతలు చేపట్టనున్నారు.. బ్రహ్మోత్సవాల తర్వాత శ్యామలరావును బదిలీ చేస్తారని చర్చ జరిగింది..అయితే గతంలో మూడేళ్ల పాటు ఈవోగా పనిచేసిన అనిల్ కుమార్ సింఘాల్‌కు తిరుమల బ్రహ్మోత్సవాలపై బాగా పట్టు ఉండడంతో బ్రహ్మోత్సవాల ముందే ఈఓను బదిలీ చేసే సాహసం చేశారని తెలుస్తోంది. ఈనెల 24 నుంచి వచ్చే నెల రెండు వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఉన్న నేపథ్యంలో ఈవో శ్యామల రావు బదిలీ చర్చనీయాంశం అయ్యింది.

అనిల్ కుమార్ సింఘాల్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి.. 1970, అక్టోబర్ 15న జన్మించారు. 1992 లో బీటెక్ సిఇసి పూర్తి చేసుకున్నారు. బీటెక్ చదువుతూనే ఐఏఎస్ కు ప్రిపేర్ అయ్యారు. 1993లో ఐఏఎస్ సాధించారు.. సర్వీస్‌లో ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నారు.. ఉమ్మడి రాష్ట్రంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా పనిచేశారు.. ఢిల్లీ ఏపీ భవన్ లో అసిస్టెంట్ కమిషనర్ గా పని చేశారు..2017 మేలో తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టారు.. జగన్ ప్రభుత్వంలోనూ ఆరు నెలల పాటు ఈవోగా ఉన్నారు. ఆ తర్వాత బదిలీ అయ్యారు.. వైద్య శాఖకు ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్నారు.. ప్రస్తుతం రెండోసారి తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టనున్నారు..

టీటీడీలో సంస్కరణలు అమలు చేసి, పాలనను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్యామల రావుకు ఇవోగా పోస్టింగ్ ఇచ్చారు.. అప్పట్లో పలువురు సీనియర్ ఐఎఎస్ లు పోటీపడినా శ్యామలరావునే నియమించారు.. అయితే కల్తీ లడ్డు వివాదం, టీటీడీ ఈవో చైర్మన్‌ల మధ్య సమన్వయ లోపంతో వైకుంఠ ఏకాదశి సందర్భంగా తొక్కిసలాట సందర్భంగా ఆరుగురు భక్తులు మృతి, వైసిపి హయాంలో ఉన్న అధికారులను బదిలీ చేయకపోవడం లాంటి విషయాల్లో శ్యామల రావు అసమర్ధంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి దష్టిలో ఉంది.. తొక్కిసలాట ఘటన నేపథ్యంలో ఈవో బదిలీ అవుతారని చర్చ నడిచింది. రిటైర్డ్ జడ్జి సత్యనారాయణ నివేదిక అందుకున్న రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనిని వ్యూహాత్మంగా చేయాలని నిర్ణయించుకుంది.. అందులో భాగంగానే ఈవో బదిలీ. 14 నెలల 21 రోజులకు ఏ ఈ ఓ ఇంతవరకూ బదిలీ కాలేదు.. ఒక్క శ్యామల రావు తప్ప.. శ్యామలరావు అతి తక్కువ సమయం మాత్రమే టిటిడి ఈవో గా ఉన్నారని చరిత్రలో నిలిచిపోతారు..ఇక ఢిల్లీలో చాలా కాలం పాటు ఏపీ భవన్ లో పనిచేసిన సింఘాల్ కు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీల అగ్ర నేతలు బాగా తెలుసు.. ఆయనకు వారితో మంచి పరిచయాలు ఉన్నాయి.. సింఘాల్‌ది స్వస్థలం ఉత్తరప్రదేశ్ కావడంతో అక్కడ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్‌తో మంచి పరిచయం ఉంది.. బిజెపిలో ఢిల్లీ పెద్దల ఆశీస్సులు ఉన్నాయి.. దీంతో అనిల్ కుమార్ సింఘాల్ ఈవో గా పని చేసేందుకు ఛాన్స్ దక్కింది. టిటిడిలో పరిపాలన, తిరుమల వ్యవహారాల్లో సింఘాల్ కి బాగా తెలిసిఉండడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రెండోసారి టిటిడి గా బాధ్యతలు చేపట్టబోతున్న సింఘాల్ కూడా టిటిడి చరిత్ర లో నిలిచిపోతారు... అప్పటి టిటిడి ఈవోగా ఉన్న ఈవో ధర్మారెడ్డి తనయుడు అనారోగ్యంతో మృతిచెందడంతో సెలవుపై ధర్మారెడ్డి వెళ్లారు. ఆయన స్థానంలో ఇన్‌ఛార్జి ఈవోగా 2023, డిసెంబర్ 6 నుంచి జనవరి 11 వరకూ ఇన్‌ఛార్జి ఈవోగా సింఘాల్ ఉన్నారు. అలా అనుకుంటే ప్రస్తుతం మూడోసారి కింద లెక్క.

దోబీఘాట్ స్థలాన్ని కాపాడాలి : సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రజకుల దోబీఘాట్‌ను ఆక్రమించి, ఇళ్లు నిర్మిస్తున్న చంద్ర ముదిరాజ్, మాజీ సర్పంచి చిరంజీవి రెడ్డిలను తక్షణమే అరెస్టు చేయాలని, దోబీఘాట్ స్థలాన్ని కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నాయకులు ఎస్.జయచంద్ర, పి.సాయిలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అధికార పార్టీ నాయకుల భూకబ్జాలు యథేచ్ఛగా సాగుతున్నాయన్నారు. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీలో 214 సర్వే నంబర్‌లో 56 సెంట్లు భూమిని ప్రభుత్వం రజకులకు కేటాయించింది. రజకులు ఆ స్థలంలోకి వెళ్లిన ప్రతిసారీ ఆ భూమిపై కన్నేసిన పెత్తందారులు అడ్డుకుంటున్నారన్నారు. కోర్టులో సైతం రజకులకు అనుకూలంగా జడ్జిమెంట్ ఇచ్చారన్నారు. దోబీఘాట్ నిర్మాణం చేపట్టకపోవడం వల్ల కబ్జాకు గురవుతుందన్నారు.

బీసీ కార్పొరేషన్ నుంచి లక్ష రూపాయల నిధులు బోరు కోసం విడుదల చేసినా ఖర్చు చేయకపోవడంతో నిధులు మురిగి పోయాయన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి దోబీఘాట్ నిర్మాణానికి నిధులు కేటాయించి, రజకులు బట్టలు ఉతక్కునేలా అధునాతన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కె.సుమన్, చిన్నబాబు, బాల విజయ్, రజక సంఘం జిల్లా కార్యదర్శి మునిరత్నం పాల్గొన్నారు.



దోబీఘాట్ స్థలాన్ని కాపాడాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో వినతి ఇస్తున్న జిల్లా కార్యదర్శి వి.నాగరాజు

విజయవంతంగా 'ఇంపాక్ట్'

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ విజయవంతంగా సాగినట్లు నిర్వాహకులు తెలిపారు. కొత్త క్లబ్బుల ఇన్‌స్టాలేషన్ ప్రోగ్రాం, అలాగే ఇంపాక్ట్ ట్రైనర్ రచించిన పుస్తక ఆవిష్కరణ గత రెండు రోజులుగా ప్రైవేటు హోటల్లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వాళ్ల కొత్తగా 25 మంది ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం నేషనల్ ప్రెసిడెంట్ మాధవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామచంద్రుడు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కదం కష్ణమూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజనల్ ప్రెసిడెంట్ తహసునీసా బేగం ఆధ్వర్యంలో జరిగింది.



రూ.60 లక్షల విలువైన ఎర్రచందనం స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శేషాచలం అటవీ పరిధిలోని అలిపిరి–చెర్లోపల్లి మార్గంలో కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న 36 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఆరుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. లగేజి వ్యాను, కారుతో సహా ఓ టూవీలర్‌ను సీజ్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్సు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ బందం, అటవీ సిబ్బంది చైతన్య, కిషోర్ లతో కలసి అలిపిరి నుంచి చెర్లోపల్లి వైపుగా కూంబింగ్ చేపట్టారని అధికారులు తెలిపారు. అరవింద్ ఐ ఆసుపత్రి సమీపంలో అటవీప్రాంతంలో కొన్ని వాహనాలు కనిపించగా వాటి దగ్గరకు వెళ్లడంతో కొంతమంది వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి ఆరుగురిని పట్టుకున్నారు. పట్టుబడిన స్మగ్లర్లను విచారించగా వారిలో ముగ్గురు కర్నాటకలోని కట్టిగేనా హళ్లి, మరో ముగ్గురు అన్నమయ్య, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన వారుగా గుర్తించామన్నారు. దీనిపై తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్ సిఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.


కనీస వేతనం రూ.26వేలివ్వాలి

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ మహాసభ డిమాండ్

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలివ్వాలని సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు జి.బాలసుబ్రమణ్యం, కందారపు మురళి డిమాండ్ చేశారు. వెంకటగిరి నాగేశ్వరి ఫంక్షన్ హాలులో దారా కోటేశ్వరరావు అధ్యక్షతన సోమవారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) తిరుపతి జిల్లా మూడో మహాసభ దారా కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జి.బాలసుబ్రమణ్యం, కందారపు మురళి మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న అందరికీ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. 17 రోజుల సమ్మెకాలపు ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలన్నారు. దహన సంస్కారాలకు 20వేలకు పెంచుతూ జీవో ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలన్నారు. జీవో నంబర్ 36 ప్రకారం చెత్త వాహనాల డ్రైవర్లకు రూ.24,500 ఇవ్వాల్సి ఉండగా, వెంకటగిరిలో అమలు జరగలేదన్నారు. ఈ మహాసభలో తిరుపతి జిల్లా నుంచి 80 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.





అధ్యక్ష కార్యదర్శులుగా డి.కోటేశ్వరరావు, వి.చెంగయ్య

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా కమిటీ ఎన్నికయ్యింది. అధ్యక్షులుగా డి.కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వడ్డిపల్లి చెంగయ్య, కోశాధికారిగా ఎస్‌కె కాలేషా, ఉపాధ్యక్షులుగా మణి, పి.సుబ్రమణ్యం, వెంకటరత్నం, సహాయ కార్యదర్శులుగా ఎన్.వెంకటరమణ, వి.పెంచలయ్య, ఎం.శ్రీనివాసులు, రామయ్య, కమిటి సభ్యులుగా భూలోకం రమేష్, భూలోకం మురళి, ఎస్.ప్రసాద్, వి.ఇంద్రమ్మ, చిన్నయ్య, చెంగయ్య, వీరాస్వామి, పి.అంకయ్య, కె.రమణమ్మ, కె.రమేష్‌బాబు, సి.వాసుదేవ మొత్తం 21 మందితో నూతన కమిటి ఎన్నికయ్యింది.

టీటీడీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్ నూతన కార్యవర్గం

అధ్యక్ష కార్యదర్శులుగా పద్మనాభం, కాటా గుణశేఖర్

ప్రజాశక్తి - తిరుపతి సిటి



తిరుమల తిరుపతి దేవస్థానం స్టాఫ్ అండ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్ (సిఐటియు అనుబంధం) నూతన కార్యవర్గాన్ని మహాసభ ఎన్నుకుంది. ఈ మేరకు వివరాలను ప్రధాన కార్యదర్శి కాటా గుణశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. గౌరవాధ్యక్షులుగా జి. వెంకటేశం, గౌరవ సలహాదారుగా కేఎన్ఎన్ ప్రసాదరావు, అధ్యక్షులుగా ఎన్. పద్మనాభం, ప్రధాన కార్యదర్శిగా కాటా గుణశేఖర్, కోశాధికారిగా పి. రాము ఎన్నికయ్యారు.

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పూజారి రత్న ప్రభాకర్, వి. వెంకటరమణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఏ. నరేష్, టి. శ్రీనివాసులు, ఆర్. వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా ఏ. నాగరత్నం, డి. యుగేంద్రరావు, బి. హనుమంత్ రెడ్డి, పట్నం దయాకర్, ధారా రవికుమార్, ఎం. మురళి, కే శ్రీనివాసులు, డి. చంద్రనాయక్, జాయింట్ సెక్రటరీలుగా బి. సుబ్రహ్మణ్యం, ఎస్ వెంకట ముని రాజు, పి. రాజశేఖర్, వి ముని కిరణ్ కుమార్, బాలాజీ, ఎం శివయ్య, ఏ. మురళీమోహన్, మహిళా కార్యదర్శులుగా జి శ్రీలక్ష్మి, వి ఆదిలక్ష్మి, వై ప్రతిభా భారతి, కార్యవర్గ సభ్యులుగా పవన్, పురుషోత్తం, అశోక్, గోవిందప్ప, నరేష్ కుమార్, ప్రభాకర్, ఎస్ భాస్కర్ రావు, ఏ మధుసూదన్ రావు, టి వెంకట ముని, కే ధనుంజయులు, ఎస్ చొక్కలింగం, నిరంజన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మునికృష్ణ, గోపి, నిర్మల, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్, పి మధుసూదన్ రావు, కృష్ణవేణి తదితరులు ఎన్నికయ్యారు.

అవే సమస్యలు.. అవే బాధలు..!

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 238 అర్జీలు

జిల్లా నలుమూలల నుండి క్షేత్రస్థాయిలో పరిష్కారానికి నోచుకోని అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీకి ప్రాధాన్యత క్రమంగా పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్ లతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 150, పంచాయతీరాజ్ 26, పోలీస్ 10, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 8 అర్జీలతో కలుపు మొత్తం 238 అర్జీలు వచ్చినట్లుగా అధికారులు ప్రకటించారు. అయితే ఎన్నిసార్లు కలెక్టరేట్‌కు వచ్చి అర్జీలు ఇచ్చినా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నది బాధితుల ఆవేదన.

విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిల్ అందజేత...



విభిన్న ప్రతిభావంతుల హిజ్రా, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 50 వేల రూపాయలు విలువ చేసే మూడు 3 చక్రాల సైకిళ్లు, ఒక వీల్ చైర్, ఒక జత చంక కర్రలు లబ్ధిదారుల కోరిక మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆ శాఖ ఏడి వినోద్ సమకూర్చారు. వీటిని లబ్ధిదారులు జి. శ్రీదేవి, డి.రాజమ్మ, ఏ.మునికష్ణారెడ్డికి సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులుతో కలసి అందజేశారు.

మా ప్రమేయం లేకుండానే : మేర్లపాక హరిబాబు, తుమ్మూరు గ్రామం, నాయుడుపేట

గత ప్రభుత్వ హయాంలో నాయుడుపేట మండలం, తుమ్మూరు గ్రామపంచాయతీ పరిధిలో జగనన్న లేఔట్ లో ఇంటి జాగాను మంజూరు చేశారు. ఆర్థిక స్తోమత లేక కేటాయించిన స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్ట లేకపోయాను. ఇటీవల హౌసింగ్ అధికారులకు కేటాయించిన స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకోవడానికి హౌసింగ్ స్కీం వర్తింపచేయాలని కోరగా, వారు ఇది వరకే మీ పేరుపై హౌసింగ్ స్కీమ్ తీసుకొని ఉన్నారు. కనుక మీకు మళ్లీ వర్తించడానికి వీలుకాదు అని సమాధానం చెప్పారు.



హౌసింగ్ కోసం ఎటువంటి దరఖాస్తు చేసుకోకుండా మా ప్రమేయం లేకుండానే లబ్ధిదారుగా మా అమ్మ పేరును చేర్చి ఇసుక, కమ్మి సరఫరా చేసినట్టుగా ఆధారాలు చూపుతున్నారు. జిల్లా కలెక్టర్ జరిగిన మోసంపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలి.

మా స్థలంలో ఇల్లు కూల్చేశారు.... : ఎం.అరుణ, తిరుపతి




ప్రభుత్వం ద్వారా 2014లో రేణిగుంట మండలం, కుర్రకాల్వ వద్ద రెండు సెంట్లు ఇంటి స్థలాన్ని పొందాను. సదరు స్థలంలో ఇంటి నిర్మాణం చేసి కాపురము ఉన్నాము. గత నెలలో రేణిగుంట రెవెన్యూ అధికారులు ఎటువంటి నోటీసును ముందస్తుగా ఇవ్వకుండా ఒకసారిగా మేము నిర్మించుకున్న ఇంటిని కూల్చివేశారు. అక్రమంగా జరిగిన కూల్చివేత పై న్యాయం కోసం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఫిర్యాదు చేశాను. అయినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. నేను వికలాంగురాలిని, అధికారులు స్పందించి న్యాయం చేయాలి.

90 శాతం వికలత్వం ఉన్నా : ఎ.నాగలక్ష్మి, తిరుపతి



మా పాప దామిని పుట్టినప్పటి నుండి 90 శాతం వికలత్వంఉంది. పాప ఆరోగ్యం కాపాడుకోవడానికి ప్రతినెలా రూ.20 వేలు ఖర్చు చేస్తున్నాం. ప్రభుత్వం రూ. 6 వేల రూపాయల పింఛను ఇస్తోంది. రూ.15 వేల రూపాయల పింఛను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వినతులు ఇచ్చి ఉన్నాం. అధికారులు ఇప్పటికైనా మా పాప పరిస్థితిని చూసి తదనగుణంగా రూ.15 వేల రూపాయలు పింఛన్ మంజూరు చేయాలని కోరుతున్నాం.

పద్మావతిపురం పార్కులో నాసిరకం పనులు



ప్రజాశక్తి -తిరుపతి టౌన్

బైరాగి పట్టెడ పద్మావతి పార్కులో కార్పొరేషన్ నిధులతో జరుగుతున్న ఇంజనీరింగ్ పనుల్లో పూర్తి డొల్లతనం కనబడుతోందని, సత్వరం పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కమిషనర్ మౌర్యకు వినతి పత్రం అందజేశారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బైరాగి పట్టెడ వాసులు, వాకర్స్ అసోషియేషన్ సభ్యులు డాక్టర్ టి. జనార్ధన్ రాజారెడ్డి, రామచంద్రయ్య ఆధ్వర్యంలో పద్మావతి పార్కు అభివద్ధి పనుల్లో జరిగే నాణ్యతా లోపాలను కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ ఆధ్వర్యంలో15 లక్షల వ్యయంతో జరుగుతున్న పనులు ఏమాత్రం నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, నాసిరకంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్‌కు 5 లక్షలు, జిమ్‌కు రూ.5 లక్షలు పేర్కొన్నారని, నేడు ట్రాక్ అధ్వానంగా వేస్తున్నారని, జిమ్ ఊసే లేదని వారు వాపోయారు. ప్రధాన గేటు వద్ద ఉన్న సూచిక బోర్డు 1లక్ష చూపించి, పాత బోర్డుకే రంగులు వేయించారని పేర్కొన్నారు,. నిధులు పక్క దారి పట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కమిషనర్ ఈ సందర్భంగా సత్వరం పార్కులో జరిగే అభివద్ధి పనులు స్వయంగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బైరాగి పట్టెడ వాకర్స్ గోపాలకష్ణ, ఎం. రవికుమార్ , పి. దేవదత్త, ఇరికి సుబ్బారెడ్డి, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 వినతులు

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కు 30 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. 21 మంది నేరుగా వచ్చి సమస్యల పరిష్కారం కోరుతూ వినతులు అందించగా, తొమ్మిది మంది ఫోన్ ద్వారా సమస్యలు వచ్చినట్లు తెలిపారు. డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికష్ణ తమ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, చెన్నారెడ్డి కాలనీ స్మశానంలోని మరమ్మత్తులు చేయించాలని, నీటి సౌకర్యం కల్పించాలని కార్పొరేటర్ పునీత కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ పాల్గొన్నారు.

గుర్తింపు కార్డులు ఇవ్వండి

మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ భాగంలో పనిచేసే కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో పాటు మిగతా కాంటాక్ట్ ఉద్యోగులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కమిషనర్ మౌర్యాకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ కరీముల్లా మాట్లాడుతూ గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల కాంట్రాక్ట్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఆహార పదార్థాలను వృథా చేయొద్దు

నగరంలోని అన్నా క్యాంటీన్లలో అందిస్తున్న ఆహార పదార్థాలను వృథా చేయకుండా కావలసినంత మేరకు భోంచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలను కోరారు. నగరంలోని న్యూ బాలాజి కాలనిలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ను సోమవారం కమిషనర్ పరిశీలించారు. ఆన్లైన్ ద్వారా ప్రజలకు ఇస్తున్న టోకెన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆహార పదార్థాలను వధా చేయవద్దని ప్రజలను కోరారు. క్యాంటీన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.



ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి శ్రమించాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి అందరూ శ్రమించాలని స్విమ్స్ డైరెక్టర్ ఆర్వి కుమార్ అన్నారు. ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవం సందర్భంగా నిరంతర వైద్య విద్యా కార్యక్రమం స్విమ్స్ ఒపిడి బ్లాక్‌లోని శ్రీ పద్మావతి ఆడిటోరియంలో జరిగిందని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ అన్నారు. స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్వి కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ వనజాక్షమ్మ, కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మాధవి, కాలేజీ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధారాణి, బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఉమామహేశ్వరి, బర్డ్ ఆస్పత్రి చీఫ్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ రాజేంద్ర జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సమాజంలో ఉన్న వృద్దులకు ఆరోగ్యకరమైన వృద్దాప్యానికి పోషకాహారం పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు సమతుల్య ఆహారం అందేలా చూడాలన్నారు. జీవితంపై సానుకూల దృక్పథాన్ని పెంపొందించేలా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని విద్యార్థులకు హితవు పలికారు.

ఫిజియోథెరపీ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం

తిరుపతి ఆర్. సి. రోడ్ లోని ఈఎస్ ఐ ఆసుపత్రిలో సోమవారం ప్రపంచ ఫిజియో థెరపి దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.శ్యాంబాబు మాట్లాడుతూ వయస్సు మళ్ళిన వారు, వయో వద్ధులు ఫిజియో థెరపీ చేసుకోవడం ద్వారా మానసికంగా దఢంగా, ఉత్సాహంగా ఉంటారని పేర్కొన్నారు. ఆసుపత్రి ఫిజియో థెరపి డాక్టర్ బి. ఎస్. ఎన్. వినోద్ కుమార్ మాట్లాడుతూ ఫిజియో థెరపి ద్వారా ఎముకలు, కీళ్ళు, నరాలు వంటి నొప్పులతో బాధపడే వారికి ఎంతో ఉపశమనం కలుగుతుందని, వద్ధులు సైతం యుక్త వయసు వారిగా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియో థెరపి డాక్టర్ బి ఎస్ ఎన్.వినోద్ కుమార్, ఆసుపత్రి ఆర్ ఎంఓ డాక్టర్. ఏవిఎస్ ప్రసాద్, నర్సింగ్ సూపరింటెండెంట్ సి.అమ్ములు పాల్గొన్నారు.

అమరా ఆస్పత్రిలో.. రేణిగుంటలోని అమర ఆస్పత్రిలో ఫిజియోథెరపీ డే నిర్వహించారు.' హెల్తీ ఏజింగ్ అండ్ ది రోల్ ఆఫ్ ఫిజియోథెరపీ' సిఎంఇ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి, నెల్లూరు, కడప, చిత్తూరు జిల్లాలకు చెందిన ఫిజయోథెరపిస్ట్‌లో ఈ సమావేశంలో పాల్గొని క్లినికల్ లెర్నింగ్, ప్రొఫెషనల్ ఇంటరాక్షన్, జ్ఞాన భాగస్వామ్యానికి వేదికగా మార్చారు. ముఖ్య అతిథులుగా ఎపి మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి, ఎస్వి మెడికల్ కాలేజీ బయోకెమిస్ట్రీ విభాగం హెచ్ఒడి ఎన్.మాధవీలత, ప్రాంతీయ రవాణా అధికారి మురళీమోహన్ పాల్గొని అమూల్యమైన సూచనలు ఇచ్చారు. అమరా ఆస్పత్రి ఫిజియోథెరపీ విభాగం హెచ్ఒడి డాక్టర్ కె.బిందుప్రియ, ఎపి స్టేట్ ఫిజయోథెరపీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

వీఆర్వో, సర్వేయర్ల పనితీరు మారాలి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామరెవెన్యూ అధికారులు, గ్రామ సచివాలయ సర్వేయర్లతో తహశీల్దారు శ్రీదేవి సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. గ్రీవెన్స్ డేకు ప్రతి ఒక్కరూ హాజరు కావల్సిఉండగా, విధులకు రానివారిని ఆమె మండిపడ్డారు. రెవిన్యూ సిబ్బంది పనితీరుబాగోలేదని, వారు పనితీరు మార్చుకోక పోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజావేదికలో వచ్చిన వినతులను త్వరగా పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్చార్జి ఎంపీడీవోగా ఏవో మోతి



ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: ఇన్చార్జి ఎంపిడి ఓగా సోమవారం ఉదయం ఎంపిడీవో కార్యాలయంలో ఎం.మోతి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపిడిఓగా పనిచేస్తున్న వెంకటరత్నమ్మ శిక్షణ కొరకు ఒక నెల రోజులు సెలవు మీద వెళ్ళగా, ఆమె స్థానంలో ఇన్చార్జి ఎంపీడీవోగా మోతి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మోతి మాట్లాడుతూ నెల రోజులకుగాను ఇన్చార్జ్ ఎంపీడీవోగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బాధ్యతలు చేపట్టనని తెలిపారు.

'గ్రీవెన్స్ డే'కు 3 అర్జీలు

ప్రజాశక్తి -దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల కేంద్రం, తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డేకు 3 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ శైలకుమారి తెలిపారు. పట్టాదారు పాసుబుక్ కోసం1, ఫ్యామిలీ సర్టిఫికేట్ కోసం1, ఇతర సమస్యలపై మరొకటి వినతి వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గోవర్ధన, హౌసింగ్ ఎఈ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాలకు పంచాయతీరాజ్ రిటైర్డ్ ఈఈ గిరినాధ్ దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా శిశు మందిరంలో చదివే పేద విద్యార్థుల ఫీజుల నిమిత్తం 37 వేల రూపాయల నగదు చెక్కును అందజేసి, 160 మంది పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ఎం.మురళీరెడ్డి, క్లబ్ అధ్యక్షులు అక్కన రమణయ్య, కార్యదర్శి రవిచంద్ర రెడ్డి, సీనియర్ లయన్ ఎస్.కె రియాజ్ అహ్మద్, మయూరి శ్యామ్ యాదవ్, రూపేష్ రెడ్డి, వీరేంద్రనాథ్, వి.రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు మూడు జాగిలాలు

ప్రజాశక్తి తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్‌లోని ఇంటెలిజెన్స్ అదనపు డిజిపి ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా పోలీస్‌కు మూడు జాగిలాలు జోనా, వేగా, సిరిని కేటాయించారు. ప్రతి జాగిలం 10 నెలల పాటు డ్యూయల్ ట్రైనింగ్ -సబ్జెక్ట్ నార్కొటిక్స్, గంజా ట్రాకింగ్ లలో శిక్షణను పొందాయి. ఈ శిక్షణ విజయవంతంగా పూర్తయిన తర్వాత, మూడు జాగిలాలు, వాటి నిర్వాహకులు ఎ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం.జనంద కుమార్, ఏఆర్ కానిస్టేబుల్స్ తిమ్మయ్య, రవీన్ వర్మ, రెడ్డి ప్రకాష్, ఎం.శ్రీనివాసులు. సోమవారం తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు వద్ద రిపోర్ట్ చేశారు. జిల్లా ఎస్పీ వారి ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. ఈ మూడు జాగిలములను తిరుమల బ్రహ్మోత్సవాల నిమిత్తం ఉపయోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి చంద్రశేఖర్, రాజశేఖర్, పోతరాజు, సాదిక్ అలీ, ఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో భక్తుడు మృతి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: గుండెపోటుతో ఓ భక్తుడు హఠాన్మరణం చెందిన సంఘటన సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో చోటుచేసుకుంది. వన్ టౌన్ సిఐ గోపి కథనం మేరకు హైదరాబాద్‌కు చెందిన మధుబాబు (52) ఆదివారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర రాలయానికి విచ్చేశారు. చంద్ర గ్రహణం సందర్భంగా ఉపవాసం ఉండి సోమవారం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ క్రమంలో ఆలయం నుంచి బయటకు వస్తూ ప్రసాదాల కౌంటర్ వద్ద ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. ఆలయ అధికారులు వెంటనే స్పందించి ఆలయ అంబులెన్సులోనే స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మధుబాబు మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా గడిచిన వారం రోజుల్లో గుండె గుండెపోటు కారణంగా ఇద్దరు ముక్కంటి భక్తులు ప్రాణాలు కోల్పోవడం చర్చనీయాంశంగా మారింది.

ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీతలకు సన్మానం



ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు సాధించిన మ హిళా వర్సిటీ అధ్యాపకు లను విసి ఆచార్య వి. ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజనీలు ఘన సన్మానం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లైన ప్రొఫెసర్ వై.ఎస్. శారద (ఇంగ్లీష్ విభాగం), ప్రొఫెసర్ ఎం.అరుణ (హోమ్ సైన్స్ విభాగం), ప్రొఫెసర్ పి.జ్యోత్స్న (బయోటెక్నాలజీ విభాగం), ప్రొఫెసర్ పి.వెంకటకృష్ణ (కంప్యూటర్ సైన్స్ విభాగం), ప్రొఫెసర్ బి.రమ్య కుబేర్ (ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్) కు ప్రభుత్వ స్టేట్ బెస్ట్ టీచర్స్ అవార్డులను 2025 సెప్టెంబర్ 5న టీచర్స్ డే సందర్భంగా విజయవాడలో సత్కరించారు. ఈ సందర్భంలో అవార్డుల గ్రహీతలను సన్మానించారు.

ఆదిశంకరలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఆదిశంకర డీమ్డ్-టు-బి యూనివర్సిటీలో డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ వారు ఆరు రోజులపాటు ఏఐసీటీఈ స్పాన్సర్డ్ అటల్ ఆధ్వర్యన్ ఎఫ్.డి.పి (ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం)ను "స్మార్ట్ ట్రాన్సిషన్స్ ఫర్ ఏ గ్రీనర్ టుమారో ఇన్నోవేషన్స్ ఇన్ ఎనర్జీ అండ్ సస్టైనబిలిటీ ఈనెల 8 నుండి 13వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఐఐటి, ఎన్ఐటి, ఇతర ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ యూనివర్సిటీలు, పరిశ్రమల నుండి వివిధ నిపుణులు, వారి అనుభవాలను నైపుణ్యాలని పంచుకోనున్నారు. ఈ కార్యక్రమ ఉద్దేశ్యం వివిధ విజ్ఞాన శాఖల సహకారాన్ని పెంపొందించడం, పాఠ్య ప్రణాళికల్ని సుసంపన్నం చేయడం, పరిశోధన సామర్థ్యాలని బలోపేతం చేయడం, ప్రపంచ స్థిరత్వ లక్ష్యాలకి అనుసంధానం చేయడమని నిర్వాహకులు తెలిపారు.

ఎస్వీయు పీజీ విద్యార్థులచే గ్రామీణ విస్తరణ కార్యక్రమం

ప్రజాశక్తి - రామచంద్రపురం: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, సామాజిక శాస్త్ర విభాగం పీజీ విద్యార్థులు ఆరోస్ పురంలో సోమవారం గ్రామీణ విస్తరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం నుండి రామచంద్రపురం ఎస్‌టి కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పివి పురం, గంగిరెడ్డిపల్లి, రామచంద్రాపురం ఎస్సీ కాలనీ, గంగమాంబాపురం, కమ్మ కండ్రిగ, మిట్టూరు, సి.రామాపురం గ్రామాలలో ప్రజలకు సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలపై అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుకన్య, ప్రొఫెసర్ డాక్టర్ జానకి రామయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

20 సూత్రాల కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్

ప్రజాశక్తి - తిరుపతి సిటి : స్వర్ణాంధ్ర 2047 అభివృద్ధి లక్ష్యానికి అనుగుణంగా 20 సూత్రాల కార్యక్రమాలను జిల్లాలో పటిష్టంగా నిర్వహించాలని 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 20 సూత్రాల కార్యక్రమాల అమలుపై ఆయన జిల్లాలో అమలవుతున్న జలజీవన్ మిషన్, అమృత 1.0 విద్యా, వైద్య, ఉపాధి హామీ శాఖలకు సంబంధించి పథకాల అమలపై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య, డిఆర్ఓ నరసింహులు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్‌లతో కలసి సమీక్ష నిర్వహించారు. విద్య, వైద్యం, పి.ఎం కిసాన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన , వ్యవసాయం, ఉపాధి హామీ అంశాల అమలుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి మెటీరియల్ కంపోనెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వర్ణాంధ్ర - 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అత్యున్నత స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. మొదటి సమావేశానికి నేడు జరుగుతున్న సమావేశానికి పోల్చుకుంటే ముఖ్యమంత్రి సంకల్పించిన మేరకు నేడు ప్రగతి పథంలో నడుస్తోందని 10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులను సాధించామన్నారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా 20 లక్షల ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలో విద్య, వైద్య రంగాలలో మెరుగైన ఫలితాలతో జిల్లాలో నాణ్యమైన మానవ వనరుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. 11 జనవరి 2025న తిరుపతి కలెక్టరేట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరిగే వివిధ పథకాలు, ప్రాజెక్టులు అమలు పైన అధికారులతో జరిగిన సమీక్షకు కొనసాగింపుగా నేటి సమీక్షలో విద్య రంగంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ బడుల మౌలిక సదుపాయాల అభివృద్ధి, పీఎం పోషణ్ ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడం వంటి కేంద్ర ప్రాయోజిత పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న " తల్లికి వందనం, ఎన్టీఆర్ వైద్య సేవ - ఆయుష్మాన్ భారత్, 102, 104 మరియు 108 సేవలు, నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా అమలు చేస్తున్న పథకాలు మరియు సేవలు పైన సమీక్ష, జల్ జీవన్ మిషన్ , అమృత్ 1.0 మరియు 2.0 అమలు , గతంలో మున్సిపల్ కార్పొరేషన్ వారు చేపట్టవలసిన కార్యక్రమాల తదితర అంశాల పైన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులతో పునః సమీక్ష చేయడం జరిగిందన్నారు. జిల్లాలో " తల్లికి వందనం " క్రింద లక్షలమంది పైగా విద్యార్థుల ఒక్కొక్కరికి 15,000 చొప్పున చెప్పిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం హామీ నిలబెట్టుకుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం మొత్తం విద్యార్థులు 1 లక్ష 26 వేల మందికి ఇస్తున్న మెనూ సంతృప్తి కరంగా ఉందన్నారు. జిల్లాలో 12 ఐసిడిఎస్ ప్రాజెక్టులు 12, అంగన్వాడీ కేంద్రాలు 2,492 ఉండగా వీటినుంచి పీఎం పోషణ్ అభియాన్ కింద పౌష్టికాహారం లబ్ధి పొందుతున్న పిల్లలు 99,736 మంది ఉన్నారని, వీరితో పాటు 10,597 గర్భిణిలకు పోషక ఆహారం కేంద్ర ప్రభుత్వ సహకారంతో పంపిణీ చేస్తున్నామని, పిల్లలకు " బాలామృతం " గర్భిణి తల్లులకు " బాల సంజీవని " క్రింద పౌష్టిక ఆహారం అందుస్తున్నామని తెలిపారు. జిల్లాలో 2 ప్రభుత్వ, ఒక మెడికల్ కాలేజీలు ఉన్నాయని, జిల్లాలో 2 సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లు, ఒక గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, 2 ఏరియా హాస్పిటల్లు, 60 పిహెచ్సీలు, 439 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ఒక ఈ ఎస్ ఐ హాస్పిటల్, 6 డిస్పెన్సరీలు, 26 అర్బన్ పిహెచ్సీలు, 20 ఆయుష్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో అవసరమైన డాక్టర్ల కొరత, డయోగ్నస్టిక్ పరికరాల కొరత, మందుల కొరత లేకుండా సకాలంలో వైద్య సేవలు అందించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం పైన దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు 20,496 మంది రోగులకు ఉచిత వైద్యం 26.23 కోట్ల వ్యయంతో పేదలకు సహాయం చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రైతుకు "అన్నదాత సుఖీభవ" క్రింద రైతులకు రూ.20 వేలు అందించడం జరిగిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , యువగళం పథకం క్రింద 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పనకు కార్యాచరణ జరుగుతొందన్నారు. ఈ కార్యక్రమంలో , రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ హరి, యాదవ కార్పొరేషన్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ , డి.ఆర్.ఓ. నరసింహులు, డి ఎం హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, జడ్పి సి.ఈ.ఓ., సి.పి.ఓ వెంకటేశ్వరులు, మునిసిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు సకాలంలో అందించాలి



ప్రజాశక్తి - చంద్రగిరి : ప్రభుత్వం రైతులకు ఎరువులు సకాలంలో అందించాలని, నష్టపరిహారం చెల్లించాలని చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ, మండల పరిధిలోని భీమవరం, కొంగరవారిపల్లి, గంగిరెడ్డిపల్లి, బొప్పరాజుపల్లి, శానంభట్ల, కొటాల, అయితేపల్లి, తదితర గ్రామాల రైతులు ఎరువులు సకాలంలో అందక ఇబ్బంది పడుతున్నారన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని తెలిపారు. రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించాలని, పంటలకు పురుగు పట్టకుండా వ్యవసాయ శాఖ వారు మందులు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల మండల పరిధిలోని రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి కేవై రాజా పార్వతి, గీత, కళావతి, బాలకృష్ణ, ఫయాజ్, నారాయణ బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై పోరాటం ఉధృతం చేయాలి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: రైతులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న యూరియా కొరత సమస్య చాలా ఆందోళనకరంగా ఉందని, ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా రైతుల సమస్యలపై పోరాట ఉధృతం చేయాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా వై.యస్. ఆర్ సీపీ సోషియల్ మీడియా అధ్యక్షులు వేలూరు రాజేష్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విడుదల చేసి ఓ ప్రకటనలో విత్తన కాలంలో యూరియా అందుబాటులో లేకపోవడం, కూలీలకు పనులు లేక ఆగిపోవడం, పంటలు ఆలస్యమవడం లాంటి పరిస్థితులు రైతు కుటుంబాలపై భారం మోపుతున్నాయన్నారు. సీజన్‌కు అవసరమైన ఎరువులు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అన్నదాతల హక్కుల పరిరక్షణకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన అన్నదాత పోరు కార్యక్రమాన్ని సెప్టెంబర్ 9వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఆర్డీఓ కార్యాలయాల వద్ద శాంతియుతంగా నిరసన తెలిపే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ నిరసనలో యువత, రైతులు పాల్గొనాలని ఆయన కోరారు.

'అన్నదాత పోరు' గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వైసీపీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఆర్కే రోజా చొరవతో, నగరి నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరతపై మంగళవారం నిర్వహించనున్న అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ వైసీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు గోడ పత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రైతుల పాల్గొనాలని కోరారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ డి జయ ప్రకాష్, ఎంపీపీ మునివేలమ్మ, వైస్ ఎంపీపీ మునస్వామి రెడ్డి, కౌన్సిలర్లు ఏకాంబరం, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండలం వైసిపి అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాత పోరుబాట పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీకాళహస్తి వైసీపీ కార్యాలయం నుండి రైతులతో కలిసి ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవోకి మెమొరండం సమర్పిస్తామని తెలిపారు. మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పిలుపు మేరకు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు జమ్మల శ్రీనివాస్ యాదవ్, జనార్దన్ రెడ్డి, సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


దొంగ ఓట్లు తొలగింపుపై దృష్టి పెట్టండి

ప్రజాశక్తి - రామచంద్రపురం: చంద్రగిరి నియోజకవర్గంలో దొంగ ఓట్లు లేని ఓటర్ల జాబితా తయారీకి, దొంగ ఓట్లు తొలిగించడానికి క్షేత్రస్థాయిలో నాయకులు కృషి చేయాలని టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి కోరారు. సోమవారం రఘునాథ రిసార్ట్స్‌లోని, చంద్రగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో తిరుపతి రూరల్ మండల క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలకు బోగస్, డబుల్ ఎంట్రీ, మై గ్రేటెడ్, మృతి, పెళ్ళి వెళ్ళిన వారి పేర్లను ఓట్ల జాబితాలో తొలగించాలని సూచించారు. తిరుపతి రూరల్ మండలంలో 20వేల దొంగ ఓట్లు ఉన్నాయని, వాటిని తొలగించడానికి దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు అలిమినేని మధు నాయుడు, వైకుంఠం శ్రీధర్ నాయుడు, బిరుదుల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఇన్సూరెన్స్ పత్రాల అందజేత

ప్రజాశక్తి - వాకాడు : తిరుపతి జిల్లా, వాకాడు మండలం, బాలిరెడ్డిపాలెంలో శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన 16 మందికి కొడవలూరు రాధాకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, వాకాడు సాయి కృష్ణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పుట్టం వెంకటేశ్వర్లు రెడ్డి, అనూరాధ దంపతులచే 14వేల రూపాయల విలువచేసే పోస్టల్ ఇన్సూరెన్స్ పత్రాలను శ్రీ పట్టాభిరామాలయం ఆలయ ధర్మకర్త, వాకాడు సొసైటీ మాజీ చైర్మన్ కొడవలూరు దామోదరరెడ్డి, దాతల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కొడవలూరు దామోదరరెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకు ఒక సంవత్సరం లోపు ఏదైనా ప్రమాదం జరిగితే వారి కుటుంబానికి 15 లక్షల రూపాయలు భరోసానిచ్చే ఇటువంటి ఇన్సూరెన్స్‌ను చేయించి వాటి పత్రాలను అందజేయడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు, షిరిడీ సాయి అక్షయ సేవా సమితి అధ్యక్షులు అల్లం రమణయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు ఆవుల సుబ్బయ్య నరేష్, హేమంత్ శర్మ, శేషాద్రిశర్మ, సాయిబాబు స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్‌కు సత్కారం



ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, మండల ఉత్తమ విద్యాశాఖ అధికారిగా కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం పొందిన బిఎన్ కండ్రిగ మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్‌ని ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 ముని సుబ్రమణ్యం, ఎస్టీయూ నాయకులు రామచంద్ర య్య, సురేష్, వెంకటేష్, కులశేఖర్, బాలసుబ్రమణ్యం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - రామచంద్రపురం: మండల పరిధిలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ మధుసూదన్ రావు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదేనన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు, అసిస్టెంట్లు గ్రామాల్లో పర్య టించి ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సిబ్బంది విధులకు సకాలంలో హాజరుకాలని హెచ్చరించారు.

ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి -కోట : కోట ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్ పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు వైద్యసేవలు అందించేందుకు డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండరాదని సిబ్బందికి తెలియజేశారు. సీనియర్ టీడీపీ నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ఆసుపత్రికి పోస్టుమార్టం ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. ఎంపీడీవో దిలీప్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీల ఆధ్వర్యంలో ఆసుపత్రి పరిసర ప్రాంతం చుట్టూ లైటింగ్ సదుపాయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈసిజీ మిషన్ కొనేందుకు నిర్ణయించినట్లు ఆసుపత్రి డాక్టర్ డోమ్ ప్రియా రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్, ఎంపిటీసీలు దారా సురేష్, షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలి బకాయిలను వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - నాగలాపురం: నాగలాపురం మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గత 12 వారాలుగా చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మురుగేషన్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి 12 వారాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వ్యవసాయ కూలీలతో ఎంపీడీవో ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు దినమణి, సుబ్బమ్మ బాలాజీ, మునస్వామి దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా రోగులకు పౌష్టికాహారం పంపిణీ



ప్రజాశక్తి - నాయుడుపేట: తిరుపతి జిల్లా టీబీ (క్షయ) కంట్రోల్ అధికారి డా శైలజా ఆదేశానుసారం టిబి క్షయ వ్యాధి కంట్రోల్ సూపర్వైజర్ రమణ య్య అభ్యర్థనతో నాయుడుపేట టౌన్ లోని ఎల్.ఏ. సాగరం- ఆస్పత్రిలో నెల్లూరు నగరానికి చెందిన బొడ్డుబో యిన భాగ్యలక్ష్మి-కృష్ణా యాదవ్ దంపతులు వారి కుమార్తె పుట్టినరోజుని పురస్కరిం చుకుని ఎల్ ఏ సాగరం ప్రాథమిక వైద్య శాలలో క్షయ రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయుడుపేట వైద్య - ఆరోగ్య ప్రోగ్రామ్ అధికారి డా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరానికి చెందిన "భాగ్యలక్ష్మి కృష్ణ యాదవ్" దంపతులు వారి కుమార్తె పుట్టినరోజు సందర్భంగా మా ప్రాథమిక వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రస్తుతం టీబీ (క్షయ) వ్యాధి కి మందులు వాడే ప్రతి ఒక్కరికి రూ.500 విలువచేసే ప్రొవిజన్స్‌ని స్వయంగా వారి చేతులతో ఇవ్వడం జరిగిందని, పుట్టినరోజులు పెళ్లి రోజుల పేరుతో పార్టీలకు వేలకు వేలు డబ్బు ఖర్చు చేస్తుంటారని అందరికీ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలన్న ఆలోచనలు వస్తే, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పి4 లో భాగంగా ముందుకు రావాలని ప్రభుత్వం తరపున ఆశిస్తున్నామని తెలిపారు. కానీ ఈ దంపతులు ఇలా ఆలోచించి రోగులకు సహాయం చేయడం ఆనందంగా ఉందని అందరూ ఇలా ఉన్నతంగా ఆలోచించి ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమములో హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.శ్రీనివాస్ రెడ్డి, ఎల్ ఏ సాగరం మెడికల్ ఆఫీసర్ డా. సుబ్బారావు, నాయుడుపేట క్షయ వ్యాధి నిర్మూలన సూపర్వైజర్ బొమ్మన రమణయ్య, లాబ్ సూపర్వైజర్ రాజా విక్రమ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయుడు పేట సిహెచ్‌సి పరిధిలో ఉండే మిగతా 60 మందికి ఎవరైనా సందర్భానుసారంగా గానీ లేక టీబీ వ్యాధి మందులు వాడుతున్న వారికి మొదటి 2నెలలుకు లేదా కనీసము, నెలకు అయినా ఆహారానికి అవసరమైన వస్తువులను నూనె, కందిపప్పు, చింతపండు, ఆనియన్స్ ఇలాంటివి నేరుగా మీ చేతులమీదుగానే ఇవ్వాలని అధికారుల ఆదేశాల మేరకు నాయుడుపేట "టీబీ" సూపర్ వైజర్ రమణయ్య కోరారు.

సీపీఎస్ ఉద్యోగులకు డిఏ బకాయిల విడుదలపై హర్షం

ప్రజాశక్తి తిరుపతి సిటీ: రాష్ట్ర సచివాలయం లో పనిచేసే సీపీఎస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గత 5 సంవత్సరాలుగా చెల్లింపుకు నోచుకొని డిఏ బకాయిలను ఉద్యోగుల ఖాతా లోకి జమ చేయడంపై ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం లో 2018 నుండి ఇవ్వాల్సిన బకాయిలకు సంబంధించి, బిల్లులు కూడా ఖజానా కార్యాలయాలకు సమర్పించిన కూడా, అవి ఉద్యోగుల ఖాతాలకు జమ కాలేదని, వీటి పై ఉద్యోగులు సంవత్సరాలుగా బకాయిల కోసం ఎదురుచూసి చివరగా హైకోర్టు ను ఆశ్రయించారన్నారు. స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం వాటిలో మొదటి విడత డిఏ బకాయిలను ఉద్యోగులకు చెల్లించిందని, అలాగే మిగతా సీపీఎస్ఉద్యోగ, ఉపాధ్యాయులకు కూడా డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని చీర్ల కిరణ్ కోరారు.

బాల బాలికల ఆర్చరీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి - క్యాంపస్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్11,14,17,19 బాలబాలికల అర్చరీ జట్టు ఎంపికలు బుధవారం శ్రీకాళహస్తి, ఎస్వి డిగ్రీ బాలుర కళాశాలలో నిర్వహించనున్నట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కిషోర్ కుమార్ తెలిపారు. గురువారం స్కేటింగ్ సెలెక్షన్స్ తిరుపతి, శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు తమ సొంత కిట్లు తెచ్చుకోవాలని తెలిపారు. 14 సంవత్సరాల లోపు బాలబాలికలు 01-01-2012 తర్వాత జన్మిచ్చి ఉండాలి, 6 వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుచున్న వారు అర్హులన్నారు. 17 సంవత్సరాల లోపు వారు 01-01-2009 తర్వాత జన్మిచ్చి ఉండాలి, 6 వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుచున్న వారు అర్హులన్నారు. 19 సంవత్సరాల లోపు బాలబాలికలు 01-01-2007 తర్వాత జన్మిచ్చి ఉండాలి, 6 వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుచున్న వారు అర్హులన్నారు. వయసు, అర్హత పత్రాలు తీసుకు రావాలని తెలిపారు. వివరాలకు 9985533560, 8121081089 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

జిల్లా షూటింగ్ బాల్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి, జీవకోన, విశ్వం హై స్కూల్‌లో షూటింగ్ బాల్ జూనియర్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుండి సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారని జిల్లా కార్యదర్శి టి. వినీత తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వం విద్యా సంస్థల డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి హాజరై ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి అవకాశాలు విస్తారంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ అంతర్జాతీయ క్రీడాకారుడు యూసఫ్, జిల్లా అధ్యక్షులు రతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక సదుపాయాలపై ఆరా

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను టిడిపి మండల అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు సోమవారం సందర్శించారు. విద్యార్థుల బాత్రూంలు, టాయిలెట్లను పరిశీలించి, పాఠశాలలోని మౌలిక సదుపాయాల గురించి వివరాలను ప్రధానోపాధ్యాయురాలు పి.మునిలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు శివశంకర్ రెడ్డి ఉన్నారు.

పిఆర్‌సి, డిఏ అరియర్స్ విడుదల చేయాలి



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంతి ఉద్యోగులకు డిఏ అరియర్స్, పిఆర్‌సి బకాయిలను వెంటనే మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గుణశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. పుత్తూరు విశ్రాంతి ఉద్యోగుల భవనంలో సోమవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి వాసన్ ఐకేర్ ఆసుపత్రి వారి సహకారంతో 45 మంది విశ్రాత ఉద్యోగులకు కంటి, వినికిడి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సి.కుప్పయ్య, కోశాధికారి రామలింగం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృపావరమ్మ, కోశాధికారి రామ్మూర్తి రాజు, జిల్లా నాయకులు రవిశంకర్, భాస్కర్ రెడ్డి, హనుమంతయ్య వివి రమణయ్య, సురేష్ బాబు, సిద్దా లింగం, రాజశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

నానో యూరియా వాడకంపై అవగాహన

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు మండలం, నెల్లిపూడి రైతు సేవా కేంద్రంలో నానో యూరియా, నానో డిఏపి వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి దీప మాట్లాడుతూ మొదటిగా దమ్ములో ఘన యూరియా వేసుకుని మిగిలిన దశలలో నానో యూరియా నానో డీఏపీ వాడుకోవాలని తెలిపారు. నానో యూరియా, డిఏపి వాడడం వల్ల వ్యవసాయంలో ఖర్చు తగ్గుతుందని, పంట దిగుబడి కూడా పెరుగుతుందని, అవి వాడే రైతుల ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కోరారు. సోమవారం వడమాలపేట మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ వడమాల పేటలో పింఛన్లు, రెవెన్యూ సమస్యలు ఎక్కువుగా ఉన్నాయని, త్వరగా వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు, వీఆర్వోలు, వివిధ శాఖల అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అనుమతి లేని లేఔట్లకు మౌలిక వసతులు ఇవ్వబడవు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక మున్సిపాలిటీ పరిధిలో అనధికారిక లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే వాటికి ఎటువంటి మౌలిక వసతులు కల్పించబడవని మున్సిపల్ కమిషనర్ మంజునాథ గౌడ్ తెలిపారు. అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణలో భాగంగా వినాయకపురం యానాది కాలనీ, సర్వే నెం.80/5 వినాయకపురంలోని అనధికార లేఔట్‌లో హద్దు రాళ్ళు తొలగించినట్లు తెలిపారు. ప్లాట్ యజమానులకు ఈ లేఔట్లలో భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవని, రోడ్లు, కరెంటు, నీరు, కాలువ సదుపాయములు కల్పించబడవని తెలిపారు. అనధికార లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు గమనించాలని కోరారు.

గురువులే దేశ నిర్మాణ శిల్పులు



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో కళాశాల అధ్యక్షులు డా. భువనేశ్వరి నేతృత్వంలో సోమవారం గురు పూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థినిలు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రిన్సిపల్ డా.భువనేశ్వరిని సత్కరించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ తనకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు తన గురువులకి అంకితం చేస్తున్నానన్నారు. ఆమెను టిటిడి ఇంజనీరింగ్ విభాగం ఉదయ్, దామోదర్, కళాశాల కార్యాలయ సూపరిండెంట్, సిబ్బంది సత్కరించారు.

పరశురామేశ్వరుడి సేవలో కమిషనర్ మౌర్య

ప్రజాశక్తి - ఏర్పేడు : గుడిమల్లం శ్రీ పరుశురామేశ్వర స్వామి వారిని తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య సోమవారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ మర్యాదలతో ఆలయాధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వినాయక మండపం వద్ద వేద పండితులచే ఆశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో రామచంద్రారెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలుషిత నీటితో వచ్చే వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - రేణిగుంట : తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డెమో కిరణ్ కమార్ రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గుత్తివారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం డయేరియా, కలుషిత నీటి వలన కలుగు వ్యాధుల నివారణ చర్యలు, దోమల నివారణ చర్యలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వర్షాలకు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని, ఆ నీటిని తాగినట్లైతే డయేరియా వచ్చే అవకాశం ఉందని, కనుక నీటిని కాచి చల్లార్చి తాగాలని తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకుని, దోమలు చేరకుండా చూసుకోవాలన్నారు. ఎటువండి అనారోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే పిహెచ్‌సిలో వైద్యుడిని సంప్రదించాలని సూచించారు.

పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం రోజు తిరుపతి, ఎంఆర్ పల్లి సర్కిల్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించాలని, రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ప్రభుత్వం తీసుకున్న వైద్య కళాశాలల పీపీపీ విధాన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ వినయ్, ఓం రాజు, మోహన్ తిరుపతి నగర నాయకులు గ్రేస్, హరీష్.తదితరులు పాల్గొన్నారు.

మిథున్ రెడ్డిని కలిసిన హరిప్రసాద్ రెడ్డి



ప్రజాశక్తి - క్యాంపస్ : వైసీపీ ప్రచార విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి. హరి ప్రసాద్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని హైదరాబాదులో వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అక్రమంగా 50 రోజులు జైల్లో నిర్బంధించబడి మధ్యంతర బెయిల్ ద్వారా విడుదలైన మా నాయకుడిని కలవడం ఆనందదాయకంగా ఉందన్నారు. ప్రభుత్వం ఉన్నా లేకపోయినా అన్ని కష్టనష్టాల్లో మీ వెంటే ఉంటానని మిథున్ రెడ్డికి తెలిపారు.